ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 174 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 26- 9 - 2024 వెల - 2
Digital Edition

GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA






# భారత పరిశ్రమల సమాఖ్య సమావేశము

**అమరావతి, సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ :**
భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన కీలక సదస్సుతో మౌలిక వసతుల రంగంలో వృద్ధి, నూతన పెట్టుబడుల అన్వేషణకు, పెట్టుబడుల్లో భాగస్వామ్యానికి మంచి అవకాశం లభించినట్లైందని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి అన్నారు. విశాఖలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల సదస్సులో మంత్రి నారా లోకేష్ తో పాటు మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐఐ సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి.. జాతీయ, రాష్ట్ర స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలబడుతోందన్నారు.

దేశంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా 5 ట్రిలియన్ ఎకానమీ సాధించడం జరుగుతోంది.

2లో

## మంత్రిని కలిసిన జిల్లా రవాణా శాఖ అధికారి.

**నంద్యాల, సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి ఐశ్వర్య రెడ్డి.




## ఏపీలో 16మంది ఐపీఎస్ అధికారులు బదిలీ

ఏపీలో 16 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు.
దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
సీఐడీ ఐజీగా వినీత్ బ్రిజ్‌లాల్‌ను బదిలీ .
ఇంటెలిజెన్స్ ఐజీ గా పి.హెచ్.డి.రామకృష్ణ
పి అండ్ ఎల్ ఐజి గా రవి ప్రకాష్
ఇంటిలెజెన్సి ఎస్పీ గా ఫకీరప్ప
డిజిపి ఆఫీస్ అడ్మిన్ డీఐజీ గా ఆర్ ఎన్ అమ్మిరెడ్డి
రోడ్ సేఫ్టీ డీఐజీ గా విజయారావ్..
ఏ ఐ జీ లా అండ్ ఆర్డర్ గా సిద్దార్థ్ కౌశల్
విశాఖ శాంతి భద్రతల డి సి పిగా మెరి ప్రశాంతి
అనకాపల్లి ఎస్పీ గా తూహిన్ సిన్హా
ఏపీఎస్పి 3 వా బెటాలియన్ కమాండెంట్ గా దీపిక..
ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపల్ గా జి ర్ రాధిక
లఇంటెలిజన్స్. ఎస్పీ గా హరిఫ్ హఫీజ్....
పి టీ ఓ ఎస్పీ గా కే ఎస్ ఎస్వీ సుబ్బారెడ్డి
పోలీసు హెడ్ క్వార్టర్స్ లో రిపోర్ట్ చేయాలనీ బాపూజి అట్టాడ కు ఆదేశాలు
ఎన్టిఆర్ జిల్లా డీ సి పీ క్రైం గాతిరుమల స్వేర రెడ్డి




# మహా రచ్చ



- మేయర్‌కు ముడుపులు ముట్టాయని ఆరోపణలు
- రాజీనామాకు కూటమి సభ్యుల పట్టు
- కరోనా నుంచి ఇప్పటివరకూ యూసీడీలో రూ.4.75 కోట్లు అవినీతి జరిగిందని ఆరోపణ
- దీనిపై అప్పటి మునిసిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వైసీపీ కార్యాలయం పేరుతో ఫిర్యాదు
- విచారణ జరపాలంటూ ఆదేశం
- విచారణను నీరుగార్చేందుకు మేయర్, అప్పటి కమిషనర్‌కు లంచాలు ముట్టాయని అభియోగం
- దీనిపై జిల్లా కలెక్టర్‌తో విచారణ జరిపిస్తామన్న కమిషనర్ సంపత్‌కుమార్
- మేయర్ పదవిలో ఉంటే విచారణకు ఆటంకం కాబట్టి రాజీనామా చేయాలంటూ పోడియంను చుట్టుముట్టిన కూటమి కార్పొరేటర్లు
- ఉక్కిరిబిక్కిరి అయిన మేయర్, వైసీపీ కార్పొరేటర్లు
- సభను రేపటికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించి వెళ్లిపోయిన మేయర్

**విశాఖపట్నం,సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్** జీవీఎంసీ సర్వసభ్య సమావేశం మంగళవారం రసాభాసగా జరిగింది. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జీవీఎంసీలో రూ.4.75 కోట్ల అవినీతి జరిగిందని, ఈ వ్యవహారంలో ప్రస్తుత మేయర్‌పైనా అభియోగాలు ఉన్నందున ఆమె రాజీనామా చేయాలంటూ కూటమి సభ్యులు పట్టుబట్టారు. ఊహించని పరిణామంతో మేయర్ గొలగాని హరివెంకటకుమారి కంగుతిన్నారు. ఆమె ముఖకవళికలు ఒక్కసారిగా మారిపోయాయి. వైసీపీ సభ్యుల నుంచి కూడా ఆశించిన మద్దతు లభించకపోవడంతో ఏం సమాధానం చెప్పాలో తెలియని స్థితిలో పోడియం దిగి అర్ధంతరంగా తన ఛాంబర్‌కు వెళ్లిపోయారు.అయినప్పటికీ కూటమి సభ్యులు మేయర్ రాజీనామా చేయాలంటూ నినాదాలు కొనసాగించారు. కొద్దిసేపటి తర్వాత మేయర్ తిరిగి కౌన్సిల్‌హాలులోకి వచ్చి ఎజెండాను ప్రారంభించేందుకు యత్నించినప్పటికీ కూటమి సభ్యులు రాజీనామా

2లో




**లడ్డూ వివాదం నేపథ్యంలో తిరుమలకు వైఎస్ జగన్**

**తిరుపతి లడ్డూ వ్యవహారం ఆంధ్రాలో రచ్చ రచ్చ రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ ఈ నెల 28న తిరుపతి వెళ్లనున్నారు. అదే రోజు రాష్ట్ర ఆలయాల్లో పూజలు చేయాలని జగన్ పిలుపు నిచ్చారు.**

**తిరుపతిసెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్**
తిరుపతి పవిత్రతను వైసీపీ దెబ్బ తీసిందని కూటమి ఆరోపణలు చేస్తోంది. లడ్డూలో జంతు కొవ్వు కలిపారని విరుచకుపడింది. కోర్టులు, కేసులు అంటూ హంగామా చేస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ పాప ప్రక్షాళన అంటూ దీక్షకూడా చేపట్టారు. ఇప్పుడు ఈ విషయం కేంద్రం దాకా కూడా పాకిపోయింది. నేషనల్ ఇష్యూగా మారింది. కల్తీ నెయ్యి వాడారంటూ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ కూటమి నేతలు ఓ వైపు ఆరోపిస్తున్నారు. మరోవైపు వైసీపీ మాత్రం.. తమ హయాంలో ఎలాంటి తప్పూ జరగలేదని చెప్తోంది. టీటీడీ ముందు నుంచి అనుసరిస్తున్న నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షల విధానాన్ని కొనసాగించినట్లు చెప్తోంది. ఈ పరిస్థితిని వైసీపీ ధీటుగా ఎదుర్కొనేందుకు రెడీ అవుతోంది.

2లో

## ఎదురుమొండి - గొల్లమంద రహదారి నిర్మాణానికి రూ.13.45 కోట్లు



- ఏ.ఐ.ఐ.బి. గ్రాంట్ ద్వారా నిర్మాణం
- కృష్ణా తీరంలో కోత నిరోధానికి
- 700 మీటర్ల మేర ఆర్.సి.సి. పర్క్యుపైన్స్ వినియోగం
- తక్షణమే పనులు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

**కృష్ణ జిల్లా సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):**
కృష్ణా జిల్లా నాగాయలంక మండలంలో ఎదురుమొండి గొల్లమంద రోడ్డు ఇటీవలి భారీ వరదలతో ఛిద్రమైంది. ఈ రోడ్డు పునర్నిర్మాణానికి రూ.13.45 కోట్లు వ్యయంతో అంచనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ముందు ఉంచారు. ఈ రోడ్డు పరిస్థితిపై కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ బాలాజీ, పంచాయతీరాజ్ ఈ.ఎన్.సి. శ్రీ బాలు నాయక్ వివరించారు. ఎదురుమొండి నుంచి గొల్లమంద వయా బ్రహ్మయ్యగారి మూల రోడ్డు కృష్ణా నది వెంబడి ఉంటుందని, నది సముద్రంలో కలిసే ప్రాంతానికి దగ్గరలో ఉన్న రోడ్డు కావడంతో తుపాన్లు, వరదల సమయంలో బ్యాక్ వాటర్స్ రోడ్డును బలంగా తాకుతుంటాయని తెలిపారు. ఫలితంగా రోడ్డు దెబ్బ తింటోందని, ఇటీవలి భారీ వరదలకు 700 మీటర్ల మేర కోతకు గురైందన్నారు.

### 8 వేల ఎకరాలు కాపాడవచ్చు

ఈ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే ప్రణాళికలు చేసి, రూ.4 కోట్లతో అంచనాతో మంజూరై పనులు ప్రారంభ దశలో ఉన్నాయని... అయితే భారీ వరదల మూలంగా ధ్వంసం కావడంతో రోడ్డు మొత్తం తిరిగి నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

2లో

# భారత పరిశ్రమల సమాఖ్య సమావేశము



దేశంలో మౌలిక సదుపాయాల రంగంలో త్వరితగతిన వృద్ధి, అంతర్జాతీయ పోటీని తట్టుకుని నిలబడి ముందుకు సాగుతూ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ కీలక పెట్టుబడులు సాధించేందుకు, ఒక మోడల్ స్టేట్ గా నిలిచే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.. ముఖ్యంగా ఎయిర్ పోర్టులు, రోడ్లు, విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్ - చెన్నై పారిశ్రామిక కారిడార్, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు మరియు గ్రీన్ పోర్టుల అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పనే రాష్ట్రాన్ని ముందుండి నడిపిస్తోందన్నారు.

లాజిస్టిక్స్, ఎకనామిక్ కారిడార్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ కు గొప్ప అవకాశాలున్నాయని 973 కి.మీ సుధీర్ఘ కోస్తా తీర ప్రాంతంతో రాష్ట్రంలో అపారమైన అవకాశాలు కల్పిస్తోందన్నారు. రూ. 17,605 కోట్ల పెట్టుబడితో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులతో పాటు కొత్తగా 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

మల్టీమోడల్ లాజిస్టిక్స్ తో కూడిన పోర్టులు మరియు ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ కారిడార్ లు అమల్లోకి రావడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్ని భారీగా తగ్గించడం ద్వారా భారతదేశం అంతర్జాతీయంగా పోటీ పడే స్థాయికి ఎదిగిందన్నారు.. నేడు జీడీపీలో సుమారుగా 14 శాతం గా ఉన్న మన లాజిస్టిక్స్ వ్యయాన్ని 8% తగ్గించుకోవడం ద్వారా మనం అంతర్జాతీయ మార్కెట్ లో పోటీ




పడగలుతున్నామన్నారు. పోర్టుల అభివృద్ధి ద్వారా లాజిస్టిక్స్ ను మెరుగుపరచుకోవడం, ఖర్చును తగ్గించుకోవడం ద్వారా మనం అంతర్జాతీయ వ్యాపారంలో పోటీ పడగలుగుతున్నాం.

ప్రస్తుతం దేశంలో ఆంధ్రప్రదేశ్ పోర్టుల అభివృద్ధిలో మారిటైమ్ హబ్ గా ఉందని, ఎయిర్ పోర్టులను ప్రాంతీయ, అంతర్జాతీయంగా అనుసంధానించడంలో గణనీయమైన పురోగతి సాధించడం ద్వారా ప్రయాణీకులు, కార్గో రవాణాలో ప్రముఖ పాత్ర పోషిస్తోందని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రభుత్వానికే తలమానికమైన ప్రాజెక్టు.. దీన్ని పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎయిర్ కనెక్టివిటీతో పాటు, ప్రయాణీకులు రద్దీ, కార్గో లాజిస్టిక్స్ ను గణనీయంగా పెంచవచ్చని తెలియజేశారు. కార్గో లాజిస్టిక్స్ ను గణనీయంగా పెంచడంతో పాటు సమగ్రంగా గ్లోబల్ మార్కెట్ విశ్లేషణకు గేట్ వ్ గా భోగాపురం విమానాశ్రయం పనిచేస్తుందన్నారు.

అలాగే ముఖ్యమంత్రి నేతృత్వంలో ఎయిర్ పోర్టులకు మౌలిక సదుపాయాలను కల్పించడం మీద దృష్టి పెట్టడంతో పాటు అదనంగా వాటిని అప్ గ్రేడ్ చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తు ఎయిర్ ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపట్టడం ద్వారా.. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఎవియేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి




తీసుకొస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో నూతన పెట్టుబడులు సాధించడానికి సంబంధించి నేడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నామని, పెట్టుబడులకు సంబంధించి సాంప్రదాయ పద్దతులను భిన్నంగా అనేక కొత్త విధానాల్లో పెట్టుబడులు పొందాల్సిన పరిస్థితి నేడు ఉందన్నారు. పీపీపీ వంటి వినూత్న విధానాలను ఇప్పటికే రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల వంటి రంగాల్లో అమలు చేస్తున్నామని, తద్వారా కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని సులభతరం చేస్తోందన్నారు.

భవిష్యత్తులో రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి పట్టణ మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం రంగంలోనూ ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరం మన మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలకు సహాయం చేసిన ప్రజా సంకల్ప వేదిక

**గిద్దలూరు సెప్టెంబర్ 25(రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఓ వెంకటయ్య యాదవ్ మహిళా అధ్యక్షురాలు ఏ నాగమణి అధ్యక్షతన గిద్దలూరు రాచర్ల రోడ్డు లోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలను సందర్శించి వారికి కావాల్సిన టేబుళ్లు, ఫ్యాన్లు, నిత్యావసర సామాగ్రి మొదలైనవి సుమారు 10,000/- రూపాయల విలువగల వాటిని బహుకరించడం జరిగింది.

ప్రజా సంకల్ప వేదిక ద్వారా ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మాజీ సైనికుల విభాగం జిల్లా అధ్యక్షులు బి. ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షులు యన్. రాజయ్య, పి. మాబున్ని, కే. కోటిలింగం, బి. శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి యు ఖాదర్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శులు మదార్ బాషా, బ్రహ్మం, సభ్యులు యన్. పీరయ్య , వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, నరసింహ చారీ, యన్. వెంకటేశ్వర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ రూపురేఖలు మారుస్తాం...

### 100 పడకల ఆసుపత్రితో పాటు 3 అన్నా క్యాంటీన్లు...




**ఆళ్ళగడ్డ** రూపురేఖలను మారుస్తామని .. 50 పడకల ఆసుపత్రి ని వంద పడకల స్థాయికి తీసుకుని వెళ్తామని.. పేదల ఆకలి తీర్చేందుకు పట్టణంలో మూడు అన్న క్యాంటీన్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభాముఖంగా హామీ ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన పాలకులు కొట్లాటలు.. కేసులు... అప్పులతో కాలక్షేపం చేశారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 100 రోజుల వ్యవధిలోనే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. మెగా డీఎస్సీ మీద తొలి సంతకం తో పాటు , వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లను పెంచిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డలో తమ పేరు వాడుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడే వారు తమ వారైనా సరే భయపెట్టి వారిపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

**శ్రీమంతం , అన్న ప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..**

ఆళ్ళగడ్డ పురపాలక సంఘ భవన ఆవరణలో పోషక మాసంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం మరియు అన్న ప్రాసన కార్యక్రమాల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు పూలు , పండ్లు , పసుపు కుంకుమలతో శ్రీమంతం చేసి వారికి చీరలను అందించారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ మాట్లాడుతూ... ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటుచేసిన శ్రీమంతం మరియు అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పోషకాలతో కూడుకున్న ఆహారాన్నీ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి,మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి , ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంగోపాల్ రెడ్డి కౌన్సిలర్ హుస్సేన్ బాషా తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం






**ఆళ్లగడ్డ జనసేన సమన్వయకర్త మల్లయ్య.. పవన్ కళ్యాణ్ కు సంఘీభావం తెలుపుతూ నిరసన దీక్షలో పాల్గొన్న జనసేన నాయకులు..**

యాంకర్ పార్ట్ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఆళ్లగడ్డ జనసేన సమానమయ కర్త మల్లయ్య హెచ్చరించారు బుధవారం

ఆళ్లగడ్డ మండలంలోని పడకండ్ల గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం తిరుమల క్షేత్రంలో జరిగిన లడ్డు అపవిత్రతపై జనసేన నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేటి నుండి చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో దీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంతకుముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

వైసీపీ నాయకులు రాజకీయం చేసుకోవాలని.. సనాతన ధర్మం జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పేదల పాలిట పెన్నిధి అని.. కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఒక్క సిరివెళ్ల మండలంలోనే 135 మంది కౌలు రైతుల ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 1.35 కోట్ల రూపాయలు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ పరిహారాన్ని అందజేయడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాదులు మురళీధర్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎదురుమొండి - గొల్లమంద
### రహదారి నిర్మాణానికి రూ.13.45 కోట్లు

కోతకు గురైన ప్రాంతంలో 700 మీటర్ల మేర తిరిగి ఆ పరిస్థితి రాకుండా తీరం వెంబడి ఆర్.సి.సి. పర్కుపైన్స్ వేస్తామని ఆ తరవాత రోడ్డు నిర్మిస్తామని వివరించారు. ఈ విధంగా రోడ్డు నిర్మిస్తే భవిష్యత్తులో ఆ ప్రాంతంలో కోతకు గురై, గండి పడకుండా చేయవచ్చని... తద్వారా 8 వేల ఎకరాలను, 12 వేల జనాభాను కాపాడవచ్చని తెలిపారు.

ఈ రోడ్డు పునర్నిర్మాణాన్ని ప్రాధాన్య అంశంగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. సవరించిన అంచనాలతో కూడిన నివేదికను సత్వరమే పంపించాలని, వ్యయాన్ని ఏ.ఐ.ఐ.బి. గ్రాంట్ నుంచి తీసుకోవాలని ఈ.ఎన్.సి.కి దిశానిర్దేశం చేశారు.

**ఫంట్ల పరిస్థితిపై నివేదిక పంపండి**

ఏటిమోగ నుంచి ఎదురుమొండి, అక్కడి దీవిలోని ఇతర పల్లెలకు ప్రజల రాకపోకల సౌకర్యం కోసం మెరుగైన ఫంట్లు అందించడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా సాయం పొందే విషయమై జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకోవాలని తన కార్యాలయ అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఫంట్లు సామర్థ్యం, తీసుకొంటున్న భద్రత చర్యలు, వాటి అమలుపై నివేదిక ఇవ్వాలని కృష్ణా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఏటిమోగ నుంచి ఎదురుమొండి వరకు వంతెన నిర్మాణం అత్యవసర ఆవశ్యకతను రోడ్లు మరియు భవనాల శాఖకు తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి నిర్ణయించారు.

## తిరుమలలో జగన్ దీక్ష

ఈ నేపథ్యంలో వైసీపీ పార్టీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 28న ఆయన తిరుపతి వెళ్ళనున్నారు. కాలి నడకను తిరుమల చేరుకుని స్వామి వారిని దర్శించుకుంటానని జగన్ అనౌన్స్ చేశారు. దాంతో పాటూ అదే రోజు ఆంధ్రాలో ఉన్న దేవాలయాలన్నింటిలో పూజలు జరపాలని జగన్ పిలుపునిచ్చారు. తిరుమల పవిత్రతను ప్రస్తుత ప్రభుత్వం దెబ్బతీసిందని...చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు తాను తిరుమల వెళుతున్నానని జగన్ చెప్పారు.

## మహా రచ్చ

చేయాలనే నినాదాలు చేయడంతో ఆమె సభను బుధవారానికి వాయిదావేస్తూ పోడియం దిగి వెళ్లిపోయారు.

మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి కౌన్సిల్ సమావేశం కావడంతో వైసీపీకి చెందిన ఎక్స్అఫీషియో సభ్యుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కుంబా రవిబాబు, పండుల రవీంద్రబాబుతోపాటు బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, జనసేనకు చెందిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా ఇటీవల మరణించిన సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్‌లో హత్యాచారానికి గురైన మెడికో మృతిపట్ల సంతాపం ప్రకటించారు. అనంతరం పలు అంశాలపై చర్చ సాగింది. మధ్యాహ్న భోజన విరామ అనంతరం టీడీపీ కార్పొరేటర్ ఒకరు నగరంలో పారిశుధ్య కార్మికుల జీతాల నుంచి ఆదాయ పన్ను పేరిట మినహాయించిన రెండు శాతం సొమ్మును కొంతమంది యూసీడీ అధికారులు, సిబ్బంది కలిసి పంచుకున్నారని, ఈ వ్యవహారంలో మేయర్‌కు కూడా ముడుపులు అందాయని ఆరోపించడంతో కౌన్సిల్ సమావేశంలో ఒక్కసారిగా దుమారం రేగింది.

**సభను కుదిపేసిన యూసీడీ కుంభకోణం**

వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యూసీడీలో రూ. 4.75 కోట్లు అవినీతి జరిగిందంటూ 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆరోపించారు. దీనికి సంబంధించి వైసీపీ కార్యాలయం పేరుతో కొంతమంది అప్పటి రాష్ట్ర మునిసిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మికి ఫిర్యాదు చేశారంటూ ఆ ప్రతిని సభలో చదివి వినిపించారు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ ప్రభుత్వం పసుపు కుంకుమ పేరుతో ఒక్కొక్కరికి రూ.పది వేలు చొప్పున జమ చేయగా, ఇన్‌యాక్టివ్‌గా ఉన్న 1,800 గ్రూపులతో ఆర్పీల ద్వారా కొత్తగా అకౌంట్ ఓపెన్ చేయించి రూ. 95 లక్షలు యూసీడీ అధికారులు కాజేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 'ఆసరా' పథకం కింద మహిళా సంఘాలకు డబ్బులు ఇస్తే, జీవీఎంసీ పరిధిలోని 20 వేల గ్రూపుల్లో ఉన్న రెండు లక్షల మంది సభ్యుల నుంచి రూ.వంద చొప్పున రూ. 20 లక్షలు యూసీడీ సిబ్బంది వసూలు చేశారని ఆరోపించారు. కొవిడ్ సమయంలో మాస్కులు కొనుగోలు పేరుతో నగరంలో లేని మహిళా ఆర్పీ ఖాతాకు రూ.ఐదు లక్షలు బదిలీ చేశారని ఆరోపించారు. వైసీపీ నేతల పిక్నిక్ పేరుతో వెయ్యి మంది ఆర్పీల నుంచి రూ.వెయ్యి చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. అలాగే మహిళా సంఘాల ఆడిట్ పేరుతో కొంత, పారిశుధ్య కార్మికుల వేతనాల నుంచి ఐటీ పేరుతో కోత పెట్టిన రెండు శాతం మొత్తం కలిపి దాదాపు రూ. 4.75 కోట్లు కుంభకోణం జరిగిందని ఆరోపించడంతో సభలో కలకలం రేపింది. దీనిలో మేయర్‌తోపాటు అప్పటి కమిషనర్‌కు కూడా వాటాలు ఉన్నాయని, అందువల్లే రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించినా తొక్కిపడేశారంటూ మరో ఫిర్యాదు వెళ్లిందని రాపర్తి కన్నా ఆరోపించారు. దీంతో కూటమి సభ్యులతోపాటు సీపీఐ, సీపీఎం సభ్యులు కూడా మేయర్ రాజీనామా చేసి విచారణకు సహకరించాలని పట్టుబట్టారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. పోడియంను సభ్యులు చుట్టుముట్టి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడంతో ఏం చేయాలో పాలుపోక మేయర్ సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించి సమావేశం నుంచి వెళ్లిపోయారు.

## మొబైల్ ఫోన్ రికవరీ మేళ

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ప్రజలు వివిధ కారణాల చేత వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తమ మొబైల్ ఫోన్ పోయిందని సిఈఐఆర్ పోర్టల్, వాట్సాప్ చాట్ బాట్ అనే సర్వీస్ ను ఉపయోగించి ఫిర్యాదు చేసిన వారి యొక్క మొబైల్ ఫోన్ లను సాంకేతికత ను ఉపయోగించి సాధ్యమైనంత వరకు రికవరీ చేయడం జరిగింది. కావున జిల్లా సైబర్ క్రైమ్ ఆఫీస్ నుండి మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న వ్యక్తులకు సంబంధిత పోలీస్ సిబ్బంది ఫోన్ చేసి మీ మొబైల్ ఫోన్ దొరికిందని తెలియజేయడం జరుగుతుంది. ఎవరికైతే ఫోన్ చేసి జిల్లా ఆఫీసు కార్యాలయానికి రమ్మని తెలియజేశారో వారు మాత్రమే జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగే మొబైల్ ఫోన్ రికవరీ మేళకు హాజరు కావలసిందిగా కోరడమైనది.

## .ద్విచక్ర వాహనాల నిలుపుదలతో ట్రాఫిక్ బిజీగా మారిన బనగానపల్లి రోడ్డు.

**పాణ్యం సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)** పెరుగుతున్న జనాభా దృష్ట్యా వాహనాల వాడకం కూడా అధికమవుతుంది. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బనగానపల్లి రోడ్డు రోజురోజుకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇరుకుగా మారుతుంది. రహదారికి ఇరువైపులా ఉన్న స్థలం కూడా ప్రయాణికులు నిలవడానికి వీలుగా లేకుండా హోటల్లు, బంకులు, ముందుకు జరిగి పబ్బం గడుపుకుంటున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆయా దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి వినియోగదారులు వస్తువుల కొనుగోళ్లకు వెళుతుంటారు ఆ సమయంలో వస్తున్న భారీ వాహనాలు అడ్డంకిగా ఉన్న నిలిచి ఉన్న ద్వి చక్రవాహనాలతో ట్రాఫిక్కుకు అంతరాయం ఏర్పడుతోంది. ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు కానీ, స్థానిక పోలీసులు కానీ, వాహనాల రాకపోకల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. గత పది సంవత్సరాల నుంచి బనగానపల్లె రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలలో అవకాశవాదులు బంకులు, రేకుల షెడ్లు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. గ్రామపంచాయతీ వారు సంవత్సరానికి కొంత పన్నును వసూలు చేస్తున్నారే తప్ప వారి కావాల్సిన సౌకర్యాలు ఏమి కానీ చూసుకోవడం లేదు. ఆర్ అండ్ బి అధికారులు మాత్రము ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు తమ శాఖకు సంబంధించిన ఖాళీ స్థలాల్లో ఉన్న ఈ రేకుల షెడ్లను ,బంకులను, తొలగించాలన్న ఆలోచన కూడా ఏ ఒక్కరికి రాకపోవడం ప్రజల కు, వాహన రాకపోకలకు, ఇబ్బంది కలుగుతుందన్న ఆలోచన కూడా లేకపోవడం నీచాతి నిచం. రాజకీయ నాయకుల అండదండలతో అవకాశవాదులు గజాల కొద్ది స్థలాన్ని కబ్జా చేసి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి రేకుల షెడ్లు, వ్యాపార సముదాయాలను, ఏర్పాటు చేసుకొని కొంతమంది సొంతంగానూ మరి కొంతమంది రూ పదివేల ప్రకారము బాడుగలకు ఇచ్చుకొని జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాల వద్ద నిలిచి ఉన్న ద్విచక్ర వాహనాలను తొలగించి భారి వాహనాల రవాణాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రయాణికులు, ప్రజలు, కోరుతున్నారు.

# ప్రజాభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.







## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్. ::** ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం నంద్యాల నియోజకవర్గంలోని అయ్యలూరు మెట్ట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం – ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు అయిన సందర్భంగా అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర 2047 పేరుతో పకడ్బందీ ప్రణాళిక రూపొందిస్తోందన్నారు. అమరావతిలో వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో వున్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వరద బాధితులకు అండగా నిలబడి ఒక తండ్రిలా ప్రజల్ని కాపాడారని గుర్తు చేశారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం అండగా ఉండి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నంతవరకు రాష్ట్రంలో ఆదర్శ పాలన కొనసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు ఆంధ్ర రాష్ట్రం ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి దిశలో పయనించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు అనేకమంది ముందుకు వచ్చి సీఎం సహాయనిధికి విరాళాలు ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులలో చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. స్వర్ణాంధ్ర 2047 దార్శనిక పత్ర రూపకల్పనలో భాగంగా క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తున్నామని ప్రజలందరూ సహకరించి అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఇది మంచి ప్రభుత్వంలో భాగంగా స్వర్ణాంధ్ర కరపత్రాలు, స్టిక్కర్లను ప్రతి ఇంటికి సచివాలయాల సిబ్బంది ద్వారా చేరవేస్తున్నామన్నారు. అంతకుముందు మంత్రి, జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు డప్పు, వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం అయ్యలూరు మెట్ట ప్రాంత నివాసి కొమ్ము రమణారెడ్డి వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 15,000 రూపాయల నగదు మొత్తాన్ని మంత్రికి అందజేశారు.

పిదప రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ఇది మంచి ప్రభుత్వ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డి, తహశీల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీవో సుగుణశ్రీ, అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెసర వాయి మరియు కరిమద్దెల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**గడివేముల. సెప్టెంబర్ (25) రిపబ్లిక్ న్యూస్.** మండలంలోని పెసర వాయి మరియు కరిమద్దెల గ్రామాలలో బుధవారం నాడు వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలోపొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

**ముఖ్య ఉద్దేశము :**

తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యమైన దిగుబడిని పొందుటకు, ప్రకృతి వ్యవసాయ వనరులను ఉపయోగిస్తూ, శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ, కొత్త ఆధునిక సాంకేతిక మెలకువలను అవలంబిస్తూ, ఉత్పాదకతను పెంచుతూ, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సహకార సలహాలతో నికర ఆదాయాన్ని పెంచడం భూసార పరీక్షలు నిర్వహించిన రైతులకు

ఈ కార్యక్రమంలో మట్టి పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు అందజేశారు, ఈ కార్యక్రమంలోపశుసంవర్ధక శాఖ, ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

### కూటమి ప్రభుత్వ ధ్యేయం మాజీ సర్పంచ్ కలాం. టిడిపి హయంలోనే గ్రామాభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమం అమీర్ హంజా.



**వెలుగోడు సెప్టెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయ మని వేలుగోడు పట్టణం మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం అన్నారు. మంగళవారం నాడు వెలుగోడు గ్రామంలోని 112, 115,116 బూతులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం తాసిల్దార్శ్రీనివాసులు.తెలుగుదేశం నాయకులు నిర్వహించారు. 100 రోజుల్లో ఉమ్మడి మ్యానిఫెస్టోలు తెలిపిన విధంగా వృద్ధాప్య వితంతు పెన్షన్లు రూ.4వేలకు , వికలాంగులకు 6000 రూపాయలకు పెంపు ,మెగా డీఎస్సీ, గ్రామీణ అభివృద్ధికి పంచాయతీకి నిధులు, అన్నక్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5లకే భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసినట్లు సీనియర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అవార్డు గ్రహీత అమీర్ హంజ పేర్కొన్నారు. వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలన గాలికి వదిలేసి, అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, రాష్ట్ర సంపద సర్వనాశనం చేసి ఏ శాఖలోనూ ఒక్క రూపాయి నిధులు లేకుండా దోచేసి సంక్షోభంలోకి నెట్టేశారని నాయకులు అన్నారు, సంక్షోభ సమయంలో . రాష్ట్ర ప్రజలు నమ్మకంతో ఎన్డీయే కూటమిని గెలిపించారని, ఆ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి అని అన్నారు. పంచభూతాలను దోచేయడమే కాకుండా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో జంతు కొవ్వు పదార్థాలు కలిసిన కల్తీ నెయ్యిని వాడి శ్రీవారి సొమ్మును దోచేయడంతో పాటు కోట్లాది హిందువుల మనోభావాలను నాటి వైసిపి ప్రభుత్వం దెబ్బతిసిందని వారు ప్రజలకు వివరించారు . అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి స్థలం, పక్కా గృహాలు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కలిలుల్లా ఖాన్ ,సచివాలయ సిబ్బంది ,రెవెన్యూ సిబ్బంది, ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవస్థలను గాడిలో పెడుతున్న చంద్రబాబు

### ప్రజా తీర్పుకు రుణం తీర్చుకుంటాం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజులు రెడ్డి, పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):** ఐదేళ్ల సైకో జగన్ ప్రభుత్వ పాలనలో గాడి తప్పిన అన్ని ప్రభుత్వ వ్యవస్థలను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నారని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. బుధవారం ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని 20వార్డు లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అధికారులతో కలసి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, పార్టీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పలువురు ముఖ్య నాయకులు ప్రజలకు వివరించారు.అనంతరం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు రాబోవు రోజుల్లో జరిగే అభివృద్ధి పనులను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వరదరాజులు రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ సైకో ప్రభుత్వంపై విరక్తితో ప్రజలంతా కూటమికి తిరుగులేని మెజార్టీతో , తమకు మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. అధికారలోకి వచ్చిన 100 రోజుల్లోనే సీఎం చంద్రబాబు దార్శనిక పాలనతో ఇది మంచి ప్రభుత్వంగా ప్రజలు మెచ్చుకునే విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా కార్యాచరణతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్,పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు



**బచ్చల పుల్లయ్యకు అభినందన**

ప్రొద్దుటూరు టిడిపి నేత మాజీ శాసన మండలి సభ్యుడు బచ్చల పుల్లయ్య కు ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారు.డైరెక్టర్ గా నియమితులైన బచ్చల పుల్లయ్యను ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి ఏ వి ఆర్ ప్రసాద్ బుధవారం మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసారు. నామినేటెడ్ పదవి వచ్చినందుకు బచ్చల పుల్లయ్యను అభినందిస్తూ శాలువా కప్పి, పూల బోకెను అందించి ఏవిఆర్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా ఐశ్వర్య రెడ్డి



**నంద్యాల సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారిగా ఐశ్వర్య రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఐశ్వర్య రెడ్డికి

పుష్ప గుచ్చమ్ అందించి సీనియర్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ స్వాగతం పలికారు విజయవాడలో రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఐశ్వర్య రెడ్డి సాధారణ బదిలీలో భాగంగా నంద్యాల జిల్లాకు జిల్లా రవాణాశాఖ అధికారులు బదిలీ అయ్యారు.

### 8 వ డిస్టిక్ లెవెల్ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి త్రో బాల్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరణ

**నంద్యాల సెప్టెంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో

గురు రాఘవేంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు శ్రీ స్వర్గీయ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థంలి8వ జిల్లా స్థాయి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి త్రో బాల్ టోర్నమెంట్ కరపత్రాన్ని గురురాజ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ఏపీ స్టేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏపీ రెడ్డి ,నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శివకుమార్ ,పాణ్యం మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, నంద్యాల జిల్లా ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ డి నాగరాజు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు దివాకర్ ,ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్స్ ఫిజికల్ డైరెక్టర్లు ,వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి మా విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నాము నవంబర్ 2,3 ,4 తేదీలలో నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందు గల గురురాజా క్రీడామైదానం నందు నిర్వహించబడునని తెలిపారు.బాల బాలికలకు ప్రత్యేకంగా నిర్వహించబడును .క్రీడాకారులకు కోచులకు వసతి , భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేయబడును .లిఎటువంటి ఫీజు రుసుము లేదు ఈ క్రీడా పోటీలలో కరస్పాండెంట్ పెద్దలు ప్రధానోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లు మీ సహాయ సహకారాలు మాకు ఎల్లవేళలా ఉండాలని ఈ క్రీడల్లో మీరు భాగస్వాములు కావాలని కోరారు




## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బుక్ లెట్ అందజేత.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ ::** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ బుక్ లెట్ ను బుధవారం నంద్యాల జిల్లా డివిజనల్ రెవిన్యూ అధికారి ఏ.పద్మజ కు సంఘం జిల్లా నాయకులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రప్ప మాట్లాడుతూ సంఘంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా రాష్ట్ర కార్యవర్గం మరియు రాష్ట్రం లోని అన్నీ జిల్లాల కార్యవర్గ సభ్యుల వివరాలు, తీసుకొన్న నిర్ణయాలు, చేసిన తీర్మానాలు ఇలా పూర్తి సమాచారంతో కూడిన బుక్ లెట్ ను జిల్లా డివిజనల్ రెవిన్యూ అధికారికి అందజేయడం జరిగినదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ ఆదేశాల మేరకు అన్నీ జిల్లాల కలెక్టర్ లకు బుక్ లెట్ అందజేస్తున్నాము అన్నారు. రాష్ట్రం లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పై పోరాడుతున్న ఏకైక సంఘం కె.ఆర్.సూర్య నారాయణ గారి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మాత్రమే అని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ముందు ఉంటుందని ఇక్కడ పరిష్కారం కాలేని పక్షంలో రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి సమస్యలు తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.తిరుపాలయ్య,



జిల్లా సహ అధ్యక్షులు యం.శ్రీహరి, జిల్లా కోశాధికారి బి.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, సిటీ అధ్యక్షులు కె.సత్యం, మహిళా నాయకురాలు ఏ.లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయులు సుప్రసాద్ ను విధుల నుండి శాశ్వతంగా తొలగించాలి

### పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ

**నంద్యాల సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పెద్ద కడుబూరు ఆది ఆంధ్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుప్రసాద్ ను విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు. బుధవారం నాడు స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా విద్యాశాఖ అధికారి (డి.ఈ. ఓ) శ్యాముల్

వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు కీచకుడిగా మారి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పెద్దకడుబూరు ఆది ఆంధ్ర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుప్రసాద్ ను తక్షణమే విధులు నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఆగస్టు నెలలో విద్యార్థులకు చరవాణి ద్వారా అసభ్యకరమైన వీడియోలు పంపించినట్లు మండల విద్యాశాఖ అధికారి ప్రాథమిక విచారణ తేలినట్లు రుజువైందని అన్నారు. ఆయనపై పెద్దకడబూరు పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినప్పటికీ , మరిన్ని క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చేలా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయులు సుప్రసాద్ తక్షణమే విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయుకులు సోమశేఖర్,షాహీద్ పాల్గొన్నారు.



## మీ పిల్లల భవిష్యత్తు మీ భవిష్యత్తు బాగుండాలంటే

# మళ్లీ మళ్లీ చంద్రబాబు సీఎంగా ఉండాలి



రుద్రవరం, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్): మీ పిల్లల భవిష్యత్తు మీ భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎం గా ఉండేలా ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలను కోరారు. మండల కేంద్రమైన రుద్రవరంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న దాసరపల్లె కాలనీలో ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అతికించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల స్థాయి అధికారులు టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మండల పరిషత్ సమావేశ భవనంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భవతులను ఆశీర్వదించారు. అనంతరం ఆమె సమావేశంలో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తు మీ భవిష్యత్తు బాగుండాలన్న మళ్లీమళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండాలని అన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సీఎంగా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా తాను గెలవడానికి కారణమైన మీకందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు మీరు పడిన ఇబ్బందులు కన్నీళ్లు కష్టాలు అన్ని దగ్గరుండి చూశానని నేను ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి దగ్గరుండి మీ సమస్యలను చూసి తెలుసుకోవడం జరిగిందన్నారు. వైసిపి నాయకులు ఎందుకు ప్రజలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేకపోయారని తాను బాధపడ్డానని ఈ సందర్భంగా తెలిపారు. తమను నమ్మి మమ్ములను గెలిపించి తెలుగుదేశం ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని ఐదు సంవత్సరాలు టిడిపి అధికారంలో ఉంటుందని ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. టిడిపి అధికారంలో ఉంటేనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఏ గ్రామంలో చూసినా రోడ్లు వేయలేదని పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయలేదని ఒక ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. విజయవాడలో వరద అతలాకుతలం చేయడంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి వరద బాధితులను పరామర్శించి వారికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రతి గ్రామం నుండి తమ వంతు సహకారంగా వరద బాధితులను ఆదుకునేందుకు చందాలు పంపడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలంతా ఒక్కటిగా ఉండాలని కోరుకుంటున్నారని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాయలసీమ వాళ్ళు విజయవాడలో విజయవాడ వాళ్లు విశాఖపట్నంలో కొట్టుకొని చావండి అంటూ గొడవలు సృష్టించేవాడని ఆరోపించారు. వందరోజులపై వైసీపీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి టీడీపీ ప్రభుత్వం ఏం చేయలేదంటూ అడ్డగోలుగా వాదిస్తున్నారని 100 రోజుల పాలనలో ప్రజలకు మేము ఏం చేసాము ఐదు సంవత్సరాల కాలంలో ఏం చేయబోతున్నామో వివరించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు పెంచిన పింఛన్లు తూచా తప్పకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఆలస్యంగా పింఛన్ పంపిణీ చేసేవారని అలాగే ఉద్యోగులకు జీతాలు సక్రమంగా అందించేవారు కాదని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు సమయానికే పెన్షన్ల పంపిణీ ఉద్యోగుల జీతాలు అందజేస్తున్నామని తెలిపారు. సర్పంచుల నిధులు నొక్కేయడంలో జగన్మోహన్ రెడ్డిని మించిన సీఎం లేడని విమర్శించారు. సర్పంచులకు నిధులు లేక గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. పార్టీలకతీతంగా సర్పంచులకు అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి ఆ నిధులను విడుదల చేయడం జరిగిందని టిడిపి ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందని ఆమె తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు 48 రోజులు కుటుంబాలను వదిలి దీక్షలలో పాల్గొంటే వారి సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తానని సీఎం చంద్రబాబు నాయుడు అంగన్వాడీలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే దిశగా సీఎం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడడం జరిగిందని వారు ఇబ్బందులను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేయడం జరిగిందని త్వరలోనే పిల్లలందరికీ ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉండి ఉంటే మన రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉద్యోగాల కొరకు కుటుంబాలు వదిలి ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని ఉండేదని ప్రజలు అభివృద్ధి మంచి పాలన పిల్లల భవిష్యత్తు బాగుండాలని తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించి తనను ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకున్నందుకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రుద్రవరం మండలంలో సిసి రోడ్లు డ్రైనేజీల అభివృద్ధి పనులు చేపట్టేందుకు రెండున్నర కోట్ల రూపాయలు సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం జరిగిందని ఈ నిధులతో గ్రామాలలో అభివృద్ధి






పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మబ్బు బాలస్వామి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి నంద్యాల జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, తహసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, హౌసింగ్ ఇన్చార్జి ఏఈ (డిఇ) నాగరాజు, ఈవోపీఆర్డి శ్రీనివాస్ శర్మ, ఏవో వరలక్ష్మి, ఏడి గిడ్డయ్య, పశువైద్యాధికారి శ్రీకృష్ణ, టిడిపి మండల నాయకుడు ఎల్వి రంగనాయకుల శెట్టి, సీనియర్ నాయకులు పోలా గురుమూర్తి, ఎర్రం ప్రతాపరెడ్డి, అల్లాడి చంద్రశేఖర్, వెలుగు సిబ్బంది పొదుపు మహిళలు ఉపాధి సిబ్బంది ఆయా శాఖల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ వ్యవస్థను పటిష్టం చేయండి.

### పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



నంద్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ :: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వకపోయినా, పొంతనలేని సమాధానాలు ఇచ్చినా, పూర్తి సమాచారం పొందుపచకపోయినా రీఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిజిఆర్ఎస్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని పీజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పిజిఆర్ఎస్ దరఖాస్తులను ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తులు ఎస్ ఎల్ ఏ వ్యవధి 24 గంటలు, 48 గంటలలో పరిష్కరించాల్సిన సమస్యలపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి పరిష్కరించాలని సూచించారు. రెవిన్యూ , పోలీసు శాఖలకు సంబంధించి అనేక దరఖాస్తులు రీఓపెన్ అవుతున్నాయని సంబంధిత అధి కారులను పిలిపించి తక్షణమే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ ఎల్ ఏ వ్యవధి 24 గంటలు మాత్రమే వుండి, పరిష్కరించని అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. సమస్యలు నిర్ణీత గడువు దాటి వెళ్ళకూడదన్నారు. ఎస్ ఎల్ ఏ 24 గంటలు వరకు వచ్చిన సమస్యలన్నీ పరిష్కారం అయితే పిజిఆర్ఎస్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తున్నట్లని కలెక్టర్ తెలిపారు. సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించే దిశలో అధికారులు వ్యవహరించేలా కమాండ్



కంట్రోల్ రూమ్ సిబ్బంది చురుకుగా పని చేయాలన్నారు. సమస్యను పరిష్కరించని పక్షంలో తగు సంజాయిషీతో అదే రోజు సాయంత్రం కలెక్టర్ ను సంప్రదించేలా అధికారులకు సూచనలు ఇవ్వాలన్నారు. ఆడిట్ లో సరియైన ఎండార్స్మెంట్ లేని ఎనిమిది దరఖాస్తులను గుర్తించి అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్యాలయాలకు అర్జీలు పంపించి పరిష్కారం కాని సమస్యల జాబితాను తనకు ఇస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి అన్ని పారా మీటర్లలో టాప్ 5 లో ఉండేలా పనులు సమర్ధవంతంగా చేయాలని కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



రుద్రవరం, సెప్టెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్): నీట్ లో ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీట్లు పొందిన ఐదుగురు విద్యార్థులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందించారు. బుధవారం అదే రుద్రవరంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలకు చెందిన పూర్వపు విద్యార్థులు బిందు ఛాయాదేవి, లోకేష్, పూజిత, శరత్ అనే విద్యార్థులతో పాటు ఆ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అలాగే మరో ఇద్దరు విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను సమావేశంలో కలిశారు. ఎంబిబిఎస్ సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థుల తో పాటు మరో ఇద్దరు విద్యార్థులను శాలువాలతో ఎమ్మెల్యే సన్మానించి అభినందనలు తెలిపారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి విద్య నేర్చుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. అలాగే ఆదర్శ పాఠశాలలో కొన్ని వసతులు సరిగా లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని పరిష్కరించాలని పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు దీంతో ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని ప్రిన్సిపాల్ కు హామీ ఇచ్చారు.

## ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్షా సమావేశం

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




నంద్యాల క్రైం, సెప్టెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు.ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసులను సమీక్ష చేశారు. ఈ మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సిసిటీయన్ఎస్లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు. హత్య కేసుల, పోస్కో కేసులు, కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని ,అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై ఎన్డిపీఎస్ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఎన్డిపీఎస్ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను, యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పీ కె.రవికుమార్, మోహన్ రెడ్డి, విజయభాస్కర్,ఆదినారాయణ, ప్రియతంరెడ్డి, నిరంజన్ రెడ్డి,యువరాజ్, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## జిల్లాలో పటిష్టంగా ఉచిత ఇసుక సరఫరా.

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 25, రిపబ్లిక్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గనులు భూగర్భ శాఖ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కు వివరించారు. బుధవారం సాయంత్రం విజయవాడ నందలి గనులు భూగర్భ శాఖ కార్యాలయం నుండి జిల్లాలలో అమలవుతున్న ఉచిత ఇసుక సరఫరా అంశంపై కలెక్టర్లతో గనులు భూగర్భ శాఖ రాష్ట్ర కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రస్థాయిలో తీసుకున్న నిర్ణయాలను, జిల్లాలో పాటించాల్సిన చర్యలను వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఇసుక రవాణాలో ఇటీవల తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలు, బుకింగ్ అనంతరం ఇంకను సరఫరా కావాల్సిన ఇసుక పంపకాలు, ఫెసిలిటేషన్ కేంద్రాలలో గుర్తించిన మరియు గమనించిన కీలక సమస్యలు, ఐ వి ఆర్ ఎస్ రిపోర్టు స్టేటస్, జీఎస్టీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అదేవిధంగా జిల్లాస్థాయి ఇసుక కమిటీ మరియు రవాణాదారుల మధ్య సేవాస్థాయి ఒప్పందం అంశం, రవాణా దారుల పనితీరు యొక్క తప్పనిసరి చెల్లింపులో మినహాయింపులు, రవాణా ఖర్చులలో భాగంగా 0-10 కిమీల లోపు, 10 కిమీ పరిధిలో 20 మెట్రిక్ టన్నుల ట్రక్కులకు చెల్లించాల్సిన నిర్ధారిత రేటు, 80 కిమీల పరిధిలో టన్నుల పరిమాణం మరియు కిమీల ప్రకారం రేటు చెల్లింపు తదితరాలను వీసీలో వివరించారు. ఈ సందర్భంగా రవాణా దారుల నమోదు మరియు పోర్టల్ లో సమ్మతిని అందించిన తర్వాతనే ట్రిప్పులు కేటాయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి . విష్ణు చరణ్, మైనింగ్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com